# మంత్రి శ్రీనివాసరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**బూర్గంపహాడ్, జనవరి29 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర రెవెన్యూ, గృహానిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బూర్గంపహాడ్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం హైదరాబాద్ సెక్రటేరియట్ లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఇంగువ రమేష్, దారం కోటిరెడ్డి ఉన్నారు.






జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 30 | జనవరి | 2026 ◆ పేజీలు : 2












# బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్

- ఇద్దరు మావోయిస్టుల మృతి
- మృతి చెందిన వారిపై ఏడు లక్షలు రివార్డ్
- ఘటనా స్థలం నుండి ఏకే - 47, 9ఎంఎం రైఫిల్, ఆయుధాలు స్వాధీనం

**చర్ల, జనవరి 29 (ప్రజాజ్యోతి):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలోని పమేడ్ పోలీస్ స్టేషన్‌లోని కౌర్‌గట్ట-గుండ్రాజ్ గూడెం అటవీ కొండ ప్రాంతంలో పమేడ్ ఏరియా కమిటీకి చెందిన సాయుధ మావోయిస్టు కేడర్లు ఉన్నట్లు నిర్దిష్ట నిఘా సమాచారం ఆధారంగా డి ఆర్ జి బృందం బుధవారం సాయంత్రం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించిందని బీజాపూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ తెలియజేశారు. ఆపరేషన్ సమయంలో, గురువారం ఉదయం 7 గంటల నుండి డి ఆర్ జి సిబ్బందికి, మావోయిస్టుల మధ్య నిరంతర ఎదురుకాల్పులు జరిగాయి అని కాల్పుల తర్వాత జరిగిన సెర్చ్ ఆపరేషన్‌లో, ఎన్‌కౌంటర్ స్థలం నుండి ఇద్దరు యూనిఫామ్‌లో ఉన్న మావోయిస్టు కేడర్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు అని అన్నారు . ఎన్‌కౌంటర్ స్థలం నుండి ఒక ఏ కె -47 రైఫిల్, ఒక 9ఎంఎం పిస్టల్ ఇతర నక్సలైట్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌ ంటరలో మరణించిన మావోయిస్టు కేడర్ల ప్రాథమిక గుర్తింపు: పమేడ్ ఏరియా కమిటీ సభ్యుడు ఎసిఎం ప్రదీప్ అలియాస్ జోగా (రివార్డు 5 లక్షలు ప్రకటించారు), పమేడ్ ఏరియా కమిటీ పార్టీ సభ్యుడు పిఎం భీమా వెకో (రివార్డు 2 లక్షలు ప్రకటించారు). బస్తర్ ఐజి మాట్లాడుతూ ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఇద్దరు మావోయిస్టు కార్యకర్తలు పమేడ్ ఏరియా కమిటీ ప్రాంతంలో వివిధ హింసాత్మక సంఘటనలు

మిగతా 2 లో...

# 50 కిలోల ఐఈడి లు నిర్వీర్యం

**చర్ల, జనవరి 29:(ప్రజాజ్యోతి):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో గురువారం డిఆర్ జి బీజాపూర్ ,ఇల్మిడి పోలీస్ స్టేషన్, సిఎస్ బి 9వ బెటాలియన్ ల సంయుక్త బృందం ఇల్మిడి-లంకపల్లి ప్రాంతంలో శోధన ఆపరేషన్ కు బయలుదేరారు. ఈ ఆపరేషన్ సమయంలో మందుపాతర నిర్మూలన ఆపరేషన్ చేస్తుండగా, లంకపల్లి కచ్చి రోడ్డులో మావోయిస్టులు అమర్చిన 20-30 కిలోల బరువున్న రెండు ఐఇడిలను స్వాధీనం చేసుకున్నారు. భద్రతా ప్రమాణాలను అనుసరించి, బిడిఎస్ బీజాపూర్ బృందం ఆ ఐఇడిలను అక్కడికక్కడే సురక్షితంగా నిర్వీర్యం చేసింది. కమాండ్



స్విచ్ సిస్టమ్ ఉపయోగించి మావోయిస్టులు రోడ్డు మధ్యలో ఐ ఈ డి ని అమర్చారు. పెద్ద వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఐఈడిని అమర్చారు. భద్రతా దళాల అప్రమత్తత నిఘా వేగవంతమైన చర్య వలన మావోయిస్టుల కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడటానికి శోధన కార్యకలాపాలు కొనసాగుతున్నాయి అని అధికారులు అన్నారు .

# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలకు నవభారత్ సహకారం అభినందనీయం

**- వాష్ రూమ్స్ ను ప్రారంభించిన తహశీల్దార్ ప్రసాద్**

**బూర్గంపహాడ్, జనవరి 29 (ప్రజాజ్యోతి):** బూర్గంపహాడ్ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో వాష్రూమ్స్ ఏర్పాటుకు పాల్వంచ నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ అందించిన సహకారం అభినందనీయమని తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్ అన్నారు. గురువారం పాఠశాలలో ఆయన పాఠశాల హెచ్ఎం గీతాజ్యోతితో కలిసి వాష్రూమ్ము ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. పాఠశాల అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో

మిగతా 2 లో...



## బీజాపూర్ లో ఎన్ కౌంటర్

(మొదటి పేజీ తరువాయి... )

పౌర హత్యలలో పాల్గొన్నారని బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ సుందర్‌రాజ్ పట్టిలింగం పేర్కొన్నారు, వీటిలో ఇటీవల కవర్‌గట్ట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ భీమా మడ్కం హత్య కూడా ఉంది అని అన్నారు .బీజాపూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ మాట్లాడుతూ, “జిల్లాలో మావోయిస్టులపై నిరంతర నిఘా ఆధారిత కార్యకలాపాల ఫలితంగా భద్రతా దళాలు స్థిరంగా విజయం సాధిస్తున్నాయి అని ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఇద్దరు మావోయిస్టు కార్యకర్తలు సంస్థలో చురుకైన సభ్యులు వారి పై గతంలో రివార్డులు ప్రకటించారు అని అన్నారు .జిల్లాలో శాంతిభద్రతలు అభివృద్ధి కార్యకలాపాలు పూర్తి దృఢ సంకల్పంతో కొనసాగుతాయి అని అన్నారు . బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, శ్రీ సుందర్‌రాజ్ పట్టిలింగం మాట్లాడుతూ, "బస్తర్ రేంజ్‌లో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల కారణంగా, మావోయిస్టు సంస్థ ఇప్పుడు చివరి దశలో ఉంది అని స్థానిక పౌరుల భద్రతకు మేము పూర్తిగా కట్టుబడి ఉన్నాము అని వివిధ పౌర హత్యలు హింసాత్మక సంఘటనలలో పాల్గొన్న ఇద్దరు మావోయిస్టు కార్యకర్తల మృతి వార్త స్థానిక జనాభాకు ఉపశమనం భద్రతను తెచ్చిపెట్టింది అని అన్నారు .ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం హింస మార్గాన్ని విడిచిపెట్టి, లొంగిపోయి గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని మిగిలిన కార్యకర్తలకు మేము మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము అని లేకుంటే, భద్రతా దళాలు చట్టానికి అనుగుణంగా నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి అని అన్నారు . డి ఆర్ జి /బస్తర్ ఫైటర్స్/సి ఆర్ పీ ఎఫ్ అదనపు బృందాలు ఈ ప్రాంతంలో విస్తృతమైన ఇంటెన్సివ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి అని అన్నారు .

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలకు నవ భారత్ సహకారం అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి... )

నవభారత్ సహకారం అందించిందన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ప్రయోగశాలలు, పరికరాలు, విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించేందుకు ఉపాధ్యాయులను నియమించారని, ఉచిత ట్యూషన్ ఏర్పాటుకు సైతం సహకరించారన్నారు. 39 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతుంటే వాష్రూమ్స్ పాటు హ్యాండ్వాష్ సౌకర్యాలు కూడా కల్పించారన్నారు. భవిష్యత్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని నవభారత్ కంపెనీ ప్రతినిధులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నవలిమిటెడ్ హెడ్సీఎస్ఆర్ సీహెచ్.శ్రీనివాస రావు, లైసెన్ ఆఫీసర్ ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ కరుణాకర్, సీఎస్ఆర్ ఫ్యాకల్టీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సీట్ నోటీసులు ఇవ్వడం సరికాదు



**ఇల్లందు, జనవరి 29, ప్రజాజ్యోతి:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సీట్ విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇవ్వడం సరి కాదని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ చావు నోట్లో తలబెట్టి కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కొట్లాడి సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్ అని, సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకోని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ కేసీఆర్ దే అని పేర్కొన్నారు. అలాంటి నాయకుడికి అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వం విచారణల పేరుతో కేసీఆర్ పై సీట్ నోటీసులు ఇవ్వడం కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనమని ఆరోపించారు. కేసిఆర్ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు నోటీసులు, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చేరపలేరని గుర్తు చేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### -ఎంపీడీవో జమలారెడ్డి



**బూర్గంపహాడ్, జనవరి 29 (ప్రజా జ్యోతి):** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరిక ధేహధారుడ్యాన్ని పెంపొందిస్తాయని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సీఎం కప్ 2025-26లో భాగంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రీడా పోటీలను తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, ఎస్సై మేడా ప్రసాద్, సర్పంచ్ మందా నాగరాజులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో క్రీడాకారుల్లో నైపుణ్యతను వెలికితీసేలా ఈ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి సుమారు 300 మందికి పైగా క్రీడాకారులు హాజరవ్వగా నాలుగు క్లస్టర్లను విభజించి అండర్ 18 వాలీబాల్, ఖోఖో, కబడ్డీ విభాగాల్లో క్రీడా పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన క్రీడల్లో క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఖోఖో బాలికల విభాగంలో బూర్గంపహాడ్ ప్రథమ, సారపాక ద్వితీయ, బాలుర విభాగంలో పినపాక పట్టీనగర్ ప్రథమ, బూర్గంపహాడ్ ద్వితీయ,వాలీబాల్ బాలుర విభాగంలో బూర్గంపహాడ్ ప్రథమ, సారపాక ద్వితీయ, బాలికల విభాగంలో బూర్గంపహాడ్ ప్రథమ, మోరంపల్లిబంజర్ ద్వితీయ, కబడ్డీ బాలికల విభాగంలో బూర్గంపహాడ్ ప్రథమ, మోరంపల్లిబంజర ద్వితీయ, బాలుర విభాగంలో పినపాక పట్టీనగర్ ప్రథమ, మోరంపల్లిబంజర్ జట్లు ద్వితీయ స్థానాల్లో గెలుపొందాయి. విజేతలకు ఎంపీడీవో, తహశీల్దార్, సర్పంచ్ల సమక్షంలో మెమోంటో, షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీ బానోత్ కృష్ణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## 2వ రోజు 88 నామినేషన్లు దాఖలు

### -మొదటి రోజు ఒక్క నామినేషన్





**ఇల్లందు, జనవరి 29, ప్రజా జ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 2వ రోజు గురువారం 88 నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేషన్ల కోసం 3 కేంద్రాలలో 8 టేబుల్స్ లను ఏర్పాటు చేశారు. ఈనెల 28న కేవలం ఒక్క నామినేషన్ వేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ వెంకన్న బాబు పర్యవేక్షణలో సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## వైభవంగా పసుపు రాట కార్యక్రమం



**చర్ల , జనవరి 29: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం మాఘ మాస శుక్ల పక్ష భీష్మ ఏకాదశి సందర్భంగా తేగడ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో పసుపు రాట కార్యక్రమం ఉదయం 8 గంటల 45 నిమిషాలకు అత్యంత వైభవంగా నిర్వహించారు . వచ్చే నెల ఫిబ్రవరి 15, 16 తేదీల్లో జరగనున్న మహా శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవానికి శ్రీకారం చుట్టుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు, నిర్వాహకులు శ్రీమాన్ యల్లమందల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.అర్చకులు భాను ప్రకాష్ వైదిక క్రియ నిర్వహణ చేశారు. తేగడ గ్రామానికి చెందిన మహిళా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. పూజలో పాల్గొన్న మహిళా భక్తులకు ఆలయ నిర్వాహకులు పండ్లు, తాంబూలాలు అందజేశారు. గురువారం నుంచి మహా శివరాత్రి వైదిక కార్యక్రమాలకు సంబంధించిన అంకురారోపణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి అని ఆలయ కమిటీ వారు తెలియచేసారు .ఈ సందర్భంగా ఈ కార్యక్రమం లో దినసరపు సత్యవతి, పుష్పవతి, దమయంతి, హైమవతి, చంద్రుగొండ సూరమ్మ, పేకేటి మాధురి, సాయి శృతి, విద్యశ్రీ, యల్లమందల నాగవేణి, జ్యోత్స్నా రమణి, భావన, సోమేశ్వరి, పొన్నపు పావని, మద్ది సత్యవతి, లక్ష్మీ, లక్ష్మీబాయి, అశ్వినీ, తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి ప్రత్యేక పూజలు



**చర్ల, జనవరి 29: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలం లో గురువారం ఆయిల్ బంక్ ఏరియాలోని మారుతినగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భీష్మ ఏకాదశి విశిష్టమైన రోజు అని భీష్ముడు మనందరికీ పితామహుడుతో సమానమని కురుక్షేత్ర యుద్ధంలో ఏకాదశి రోజున అంపశయ్యపై ఉన్న భీష్మ పితామహుడు పాండవులకు శ్రీ విష్ణు సహస్రనామం అందించాడని కాబట్టి ఈ భీష్మ ఏకాదశి తిథి రోజే శ్రీ విష్ణు సహస్రనామం జయంతిని కూడా జరుపుకుంటారు అని అలాగే భీష్మ పితామహుడు ఉత్తరాయణ పుణ్యకాలంలో తన ప్రాణాలను వదిలి మోక్షం పొందిన రోజు కాబట్టి దీనిని భీష్మ ఏకాదశి అంటారు అని అన్నారు . ఇది ఉత్తరాయణ పుణ్యకాలంలో వస్తుంది అని దీనిని అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు అని ఈ సందర్భంగా సాయంత్రం ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణము చేశామని తెలిపారు .ఈ కార్యక్రమం లో భక్తులు పాల్గొని విష్ణు సహస్రనామ పారాయణము చేసి శ్రీ మహా విష్ణువు కరుణా కటాక్షాలను పొందారు .